ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్టార్టప్ ఇండియా కార్యక్రమం కేవలం ఒక పథకం కాదని, విభిన్న రంగాలను కొత్త అవకాశాలతో అనుసంధానించే 'రెయిన్‌బో విజన్' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కేంద్రీకృత విధానం ద్వారా - భారత డీప్-టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ విస్తరిస్తున్నదని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
3. భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యం - పురోగతి పథంలో పయనిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చెప్పారు.
4. ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిని భారత్ నిశితంగా గమనిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

----------------------------------

**REV. EVE PM-STARTUP EVENT**

స్టార్టప్ ఇండియా కార్యక్రమం కేవలం ఒక పథకం కాదని, విభిన్న రంగాలను కొత్త అవకాశాలతో అనుసంధానించే 'రెయిన్‌బో విజన్' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో జాతీయ స్టార్టప్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడారు. స్టార్టప్ ఇండియా మిషన్ కేవలం పదేళ్లలోనే ఒక విప్లవంగా మారిందని, దేశవ్యాప్తంగా కొత్త సంస్కృతిని పెంపొందిస్తుందని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు

**Byte - Narendra Modi**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, గత దశాబ్దంలో స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో ఒక పెద్ద మార్పు వచ్చిందని అన్నారు.

**NSD**

---------------------------

**VAISHNAW- DEEP TECH STARTUP**

కేంద్రీకృత విధానం, నిధుల ద్వారా భారత్ డీప్-టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ విస్తరిస్తున్నదని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈనాడు దేశంలోని 80 శాతం స్టార్టప్‌లు AI నేతృత్వంలో ఉన్నాయని, ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం ఇప్పటివరకు 23 స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చిందని అన్నారు. సెమికాన్ ఇండియా 2025లో సంస్థాగత నిధుల కోసం ఒక బిలియన్ డాలర్ల ఇండియా డీప్ టెక్ అలయన్స్ ను ప్రకటించారని మంత్రి చెప్పారు. లక్ష కోట్ల రూపాయల కార్పస్‌తో పరిశోధన అభివృద్ధి, నిధులు ఆవిష్కరణ సామర్థ్యాలను బలోపేతం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**REV. FERTILIZERS-2024-25**

కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో రైతుల వ్యవసాయ అవసరాలను సకాలంలో తీర్చడానికి రికార్డు స్థాయిలో ఎరువులను  అందుబాటులో ఉంచినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. రైల్వే అధికారులు, పోర్ట్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎరువుల కంపెనీల మధ్య సమన్వయంతో ఇది సాధ్యమైందని తెలిపింది. మంత్రిత్వ శాఖ - ఎరువుల కంపెనీలతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించిందని, డిమాండ్, సరఫరాను నిరంతరం పర్యవేక్షించిందని, సరఫరాకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించిందని పేర్కొంది. ఈ చర్యల వల్ల దేశంలో ఏ ప్రాంతంలోనూ ఎరువుల కొరత ఏర్పడలేదని తెలిపింది.

**NSD**

---------------------------

**FUR. REV. PM-ASSAM WEST BENGAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి రెండు రోజుల పాటు పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో పర్యటిస్తారు. తన పర్యటన మొదటి రోజున ప్రధానమంత్రి పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును, గువాహటి, హౌరా రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారు. అనంతరం మాల్దాలో 3 వేల 250 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు రైలు, రహదారి మౌలిక ప్రాజెక్టులతో పాటు  మరో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం అస్సాంలోని గువాహటిలో బోడో సమాజం వారసత్వాన్ని చాటి చెప్పే చారిత్రాత్మక సాంస్కృతిక కార్యక్రమం 'బగురుంబా ధౌ 2026'లో పాల్గొంటారు. రెండవ రోజున అస్సాంలోని కాలియాబోర్‌లో 6 వేల 950 కోట్ల రూపాయలకు పైగా విలువైన కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ చేస్తారు. రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------

**EVE. JAISHANKAR - JAPAN EAM**

భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యం - పురోగతి పథంలో పయనిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిత్సు మొటెగీతో కలిసి 18వ భారత్-జపాన్ వ్యూహాత్మక చర్చలకు సహ-అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్... అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఉన్న నష్టాలను తగ్గించడంలో భారత్, జపాన్‌లకు అపారమైన సామర్థ్యం ఉందన్నారు. ఇరు దేశాలు ఆర్థిక సహకారం, సముద్ర భద్రత, కీలక ఖనిజాలు, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు, బహుపాక్షిక సహకారంతో సహా అనేక విస్తృత అంశాలపై ఇరువురు నాయకులు చర్చించారు. ఇండో-పసిఫిక్, ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై తాము అభిప్రాయాలను పంచుకున్నామని విదేశాంగ మంత్రి తెలిపారు.

**BYTE – JAISHANKAR**

**NSD**

---------------------------

**MEA- IRAN**

ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిని భారత్ నిశితంగా గమనిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. న్యూఢిల్లీలో MEA ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆ దేశంలో నివసిస్తున్న భారతీయ పౌరుల ప్రయోజనాల కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందని అన్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు తొమ్మిది వేల మంది పౌరుల్లో - ఎక్కువగా విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ఇరాన్‌లోని పరిస్థితుల దృష్ట్యా భారతీయులు ఇరాన్‌ను సందర్శించవద్దని, అక్కడ ఉన్న భారతీయులు స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం సలహాలను జారీ చేసిందని జైస్వాల్ చెప్పారు.

**Byte- Randhir Jaiswal**

**NSD**

---------------------------

**కేంద్ర మంత్రి జువల్ ఓరం**

కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ఈ రోజు హైదరాబాద్ శివారులోని చేగురూ గ్రామంలోని కన్హశాంతి వనంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గదాస్ ఊకే తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

**DESK**

--------------------------------

**సుప్రీం – ఎమ్మెల్యేల అనర్హత కేసు..**

తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హత కేసుపై సుప్రీంకోర్టులో ఈ రోజు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ జరిపింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వి కోర్టుకు నివేదికను అందచేశారు. ఇప్పటివరకు ఏడుగురు ఎమ్మెల్యేలపై విచారణ జరిపి తీర్పు వెలువరించారని నివేదికలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో స్పీకర్ విఫలమయ్యారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి

తీసుకెళ్లారు. మిగతా ఎమ్మెల్యేల విచారణను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని న్యాయస్థానం సూచించి, తదుపరి విచారణను రెండు వారాల పాటు  వాయిదా వేసింది.

**DESK**

--------------------------------

**IMD - DAY**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని భారత వాతావరణ శాఖ నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది. అస్సాం, మేఘాలయ, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, లడఖ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో మంగళవారం వరకు దట్టమైన పొగమంచు ఉంటుందని ఆ శాఖ పేర్కొంది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో చలిగాలులు వీస్తాయని తెలిపింది.

**NSD**

---------------------------

**మేడారం జాతర...**

తెలంగాణలో మేడారంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తుల రద్దీ పెరిగింది. సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. మేడారం పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. సమ్మక్క-సారలమ్మ దర్శనానికి క్యూలైన్‌లలో భక్తులు పెద్ద సంఖ్యలో వేచి ఉన్నారు. కాగా, రోజురోజుకు మేడారంలో భక్తుల రద్దీ పెరుగుతుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

**DESK**

--------------------------------

**GAURAV EP-I 16.01.2026**

**FUR. REV. PM-ASSAM WEST BENGAL**

Prime Minister Narendra Modi will be on a two-day visit to West Bengal and Assam, begining tomorrow. On the first day of his visit, Prime Minister will flag off India’s first Vande Bharat Sleeper Train between Howrah and Guwahati (Kamakhya) at Malda town railway station and Guwahati (Kamakhya)-Howrah virtually. Developed to meet the growing transportation needs of modern India, the fully air-conditioned Vande Bharat Sleeper train is set to offer passengers an airline-like travel

experience at economical fares. It will make long-distance journeys faster, safer, and more convenient. He will also lay the foundation stone of multiple rail and road infrastructure projects worth more than three thousand two hundred fifty crore rupees in a public function at Malda, West Bengal. Prime Minister will also lay the foundation stone of four major railway projects in West Bengal. This includes, the new rail line between Balurghat and Hili, next-generation freight maintenance facilities at New Jalpaiguri, upgradation of the Siliguri Loco Shed, and modernization of Vande Bharat train maintenance facilities in Jalpaiguri district. These projects will strengthen passenger and freight operations, improve logistics efficiency in North Bengal, and generate employment opportunities in the region. Prime Minister will further virtually flag off 4 New Amrit Bharat Express trains in Malda. Later in the **evening**, he will participate in Bagurumba Dwhou 2026, a historic cultural event celebrating the rich heritage of the Bodo community in Guwahati, Assam. On this occasion, more than 10 thousand artists from the Bodo community will perform Bagurumba dance in a single, synchronised presentation. On the second day of the visit, Mr Modi will perform Bhoomi Pujan for the Kaziranga Elevated Corridor Project, worth over 6 thousand 950 crore rupees in Kaliabor, Assam. On the occasion, Mr Modi will also flag off 2 New Amrit Bharat Express trains between Guwahati and Rohtak, and Dibrugarh and Lucknow. On the same day, Prime Minister will visit Singur, Hooghly in West Bengal, where he will inaugurate, lay the foundation stone and launch various development projects worth more than 8 hundred 30 crore rupees. Mr Modi will also lay the foundation stone of the Extended Port Gate System at Balagarh, including an Inland Water Transport (IWT) terminal and a Road Over Bridge. On the same day, Prime Minister will flag off three Amrit Bharat Express trains from Kolkata to other states.
**SAKLEN/SAUMYA/DIPENDRA/1658 HRS**

**GAURAV** **EP-I**
**16.01.2026**
**REV. EVE PM-STARTUP EVENT**

Prime Minister Narendra Modi today said that the Startup India programme is not just a scheme but a ‘Rainbow Vision’ that connects diverse sectors with new opportunities. Addressing an event marking a decade of Startup India on National Startup Day in New Delhi, Mr Modi said

that the Startup India Mission has become a revolution in just ten years, fostering a new culture across the country. He noted that India is the world's third-largest startup ecosystem. Observing that India's youth are focused on solving real problems, the Prime Minister commended young innovators for their courage to dream anew.

**(Byte : Narendra Modi)**

On the occasion, Mr Modi also visited the exhibition area at the event and interacted with exhibitors. In his address, Union Commerce and Industry Minister Piyush Goyal said, in the last decade a big change has been brought in the startup ecosystem under the leadership of the Prime Minister.

**(BYTE : GOYAL)**

**<><>ANKIT/ANUPAM/1629 HRS**

**GAURAV EP-I 16.01.2026**

**EVE. JAISHANKAR - JAPAN EAM**

External Affairs Minister (EAM) Dr. S. Jaishankar has said that the Special Strategic and Global Partnership between India and Japan is on an upward trajectory. Mr Jaishankar said this after co-chairing the 18th India-Japan Strategic Dialogue with his Japanese counterpart, Toshimitsu Motegi, in New Delhi today. He said that India and Japan hold immense potential for shaping the world order and de-risking the international economy. In a social media post, the External Affairs Minister said that both countries discussed a wide range of issues during the discussions, including deeper economic cooperation, maritime security, supply chain resilience, critical minerals, technology, people-to-people ties, and multilateral cooperation. He noted that the discussions reflected the shared interests and mutual understanding between the two countries. The EAM added that he also had a useful exchange of perspectives on the Indo-Pacific and regional and global developments.

Earlier, in his opening address ahead of the talks with the Japanese Foreign Minister, Dr. Jaishankar said that over the last two decades, India and Japan have successfully transformed their relationship from a purely economic one into a comprehensive and strategic partnership. He observed

that India's MAHASAGAR initiative and Vision for the Indo-Pacific closely align with Japan's Free and Open Indo-Pacific outlook.

**(BYTE - JAISHANKAR)**

Mr. Motegi gifted Dr. Jaishankar the uniform of the Japanese national cricket team. In return, Dr. Jaishankar presented his Japanese counterpart with a cricket bat signed by the Indian cricket team, reflecting their shared passion for the sport.

**<><><> VISHNU/1730 HRS**

**GAURAV 16.01.2026**

**REV. FERTILIZERS-2024-25**

The Central Government **had** ensured record availability of fertilizers for farmers during the year 2024-25 to meet their agricultural needs in a timely manner. The Chemical and Fertilizers Ministry said that against an estimated national requirement of about 152.50 crore bags of fertilizers, the government ensured a total availability of around 176.79 crore bags. The Ministry said that this surplus availability reflects the Government's strong commitment to supporting farmers and maintaining uninterrupted agricultural activities across the country. It said that this achievement was made possible through close coordination among the Railway authorities, Port authorities, State Governments, and fertilizer companies. The Ministry said that it held regular review meetings with fertilizer companies, continuously monitored demand and supply and resolved supply-related issues promptly. These proactive steps ensured that no region in the country faced a shortage of fertilizers.

**SAKLEN/1728**

**GAURAV EP-I 16.01.2026**

**VAISHNAW- DEEP TECH STARTUP**

Union Minister for Electronics and IT Ashwini Vaishnaw today said that Bharat's deep-tech startup ecosystem is expanding, driven by focused policy and funding support. In a social media post, the Minister said that today, 80 percent of India's startups are AI-led. He added that Design

Linked Incentive scheme under India Semiconductor Mission has supported 23 startups so far. The Minister also highlighted that for institutional funding, one billion dollar India Deep Tech Alliance was announced at Semicon India 2025. He noted that the Research Development and Innovation Fund, with a corpus of 1 lakh crore rupees, is also strengthening innovation capabilities.

**SAKLEN/1736 HRS**

**GAURAV EP-1**
**16/01/2026**

**MEA- IRAN**

External Affairs Ministry has said that India is keeping a close eye on the prevailing situation in Iran. During a media briefing in New Delhi, MEA spokesperson Randhir Jaiswal said that India is committed to take whatever steps required in the interest of the Indian citizens living in that country. He said, around nine thousand citizens, mostly students are currently living in Iran. Mr Jaiswal said that in recent days, considering the situation in Iran, MEA has issued few advisories suggesting Indians to avoid visiting Iran and also those in Iran are advised to return.

**( Byte- Randhir Jaiswal )**

**Anand / Anupam 1752**

**NEELAM DP-I 16.01.2026**
**IMD - DAY**

India Meteorological Department (IMD) has issued an orange color warning for dense to very dense fog conditions over Delhi, Haryana, Chandigarh, Punjab, Uttarakhand and Uttar Pradesh today. The Met Department also predicted dense fog at isolated places over Assam, Meghalaya, Bihar, Himachal Pradesh, Jammu-Kashmir, Ladakh, West Bengal and Sikkim till Tuesday. According to IMD, cold wave conditions will prevail over Haryana, Chandigarh, Delhi and Himachal Pradesh. Meanwhile, ground frost conditions are expected in Uttarakhand today.

**<><>BHANU/NITIKA/1319HRS**